ఆకాశవాణి  హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.06.2024                                        సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ – ఎన్.డి.ఏ నేత నరేంద్రమోదిని ఆహ్వానించారు. ఎల్లుండి సాయంత్రం 6 గంటలకు నరేంద్ర మోది మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు.
2. ఎన్.డి.ఏ మిత్ర పక్షాల నాయకులందరూ కలిసి నరేంద్రమోదిని  ఏకగ్రీవంగా  ఎన్.డి.ఏ నేతగా ఎన్నుకున్నారు.
3. తన జీవితంలో ప్రతి క్షణం భారత రాజ్యాంగ పరిరక్షణకు అంకితమని ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు డిల్లీ లో జరిగిన  ఎన్.డి.ఏ., యం.పి ల సమావేశంలో అన్నారు.
4. ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్ లో ఈ సాయంత్రం ఫ్రెంచ్ ఓపెన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్స్ మ్యాచ్ లు జరగనున్నాయి.

OATH CEREMONY - 1

కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము – ఎన్.డి.ఏ నేత నరేంద్రమోదిని ఆహ్వానించారు. ఎల్లుండి సాయంత్రం 6 గంటలకు ఆయన మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు. ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులచేత, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయిస్తారు. కొత్త ఢిల్లీలో ఈరోజు జరిగిన ఎన్.డి.ఎ సమావేశంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఈవిషయం తెలిపారు. ఎన్.డి.ఏ నాయకులు ఈరోజు రాష్ట్రపతిని కలుసుకొని కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా వున్నామని ప్రతిపాదించారు. అంతకుముందు ఈ ఉదయం ఎన్.డి.ఏ పార్లమెంటరీ పార్టీ పాత పార్లమెంట్ భవనంలోని సెంట్రల్ హాల్ లో జరిగిన సమావేశంలో నరేంద్రమోదిని తన నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్రమంత్రి ఈ మేరకు చేసిన ప్రతిపాదనను ఎన్.డి.ఏ మిత్ర పక్షాల నాయకులందరూ సమర్ధించారు. నరేంద్రమోది లోక్ సభలో బిజెపి నాయకుడిగా, బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా కూడా ఎన్నికయ్యారు. ఈ పదవులకు అత్యంత అర్హత గల వ్యక్తి నరేంద్రమోది అంటూ... రాజ్ నాధ్ సింగ్ ఆయన పేరు ప్రతిపాదించగా, కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ సమర్ధించారు. టి.డి.పి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... మోది దార్శనిక నాయకత్వంలో ప్రభుత్వం అనేక కీలక చర్యలు తీసుకుందని, దేశం గత పదేళ్లలో గణనీయమైన ప్రగతి, పరివర్తన సాధించిందని అన్నారు. ప్రధానమంత్రికి తన మద్దతు తెలియజేస్తూ బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ యునైటెడ్ అధ్యక్షుడు నితీష్ కుమార్ - మోది నాయకత్వంలో ఎన్.డి.ఏ భాగస్వాములందరం కలిసి పనిచేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నరేంద్రమోది

మాట్లాడుతూ... ఎన్.డి.ఏ అధికారం కోసం చేతులు కలిపిన పార్టీల కూటమి కాదని, దేశం ముందు - అన్న స్ఫూర్తితో పనిచేసేందుకు కట్టుబడి వున్న ఒక సమూహమని అన్నారు. అన్ని నిర్ణయాల్లో అంగీకారం వుండే లక్ష్యంతో కమిటీ పని చేస్తుందని, కొత్త ప్రభుత్వం సుపరిపాలన, అభివృద్ధి, సామాన్య పౌరుల జీవితాల్లో అతి తక్కువ జోక్యం అనే సూత్రాలు ఆధారంగా పని చేస్తుందని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలను ఎన్నికల వాగ్దానాల విషయంలో విమర్శిస్తూ ఆయన... ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాలు ప్రజలను తప్పు దోవ పట్టించాయని, కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో కనీసం వంద స్థానాలు కూడా గెలుచుకోలేకపోయిందని నరేంద్రమోది విమర్శించారు. బిజెపి అధ్యక్షుడు జె.పి.నడ్డా మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికలలో ఎన్.డి.ఏ వరుసగా మూడవసారి మెజారిటీ సాధించిందని, అసెంబ్లీ ఎన్నికలలో ఒడిషా, ఆంధ్రప్రదేశ్ లలో అద్భుతమైన విజయం లభించిందని నడ్డా అన్నారు. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అనురాగ్ సింగ్ ఠాకూర్, లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ వర్గం అధినేత చిరాగ్ పాశ్వాన్, ఎన్.సి.పి అధినేత అజిత్ పవార్, ఆర్.ఎల్.డి నేత జయంత్ చౌదరి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, అప్నా దళ్ (ఎస్) నేత అనుప్రియాపటేల్, జనతాదళ్ (సెక్యులర్) నేత హెచ్.డి.కుమారస్వామిలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాధ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాధ్ షిండే, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, గోవా ముఖ్యమంత్రి ప్రమోద సావంత్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, మణిపూర్ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఎన్.ఎస్.డి.

పి.ఎమ్. కాన్స్టిట్యూషన్

తన జీవితంలో ప్రతిక్షణం భారత రాజ్యాంగ పరిరక్షణకు అంకితమని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ యిచ్చిన రాజ్యాంగం వల్లే పేదరికంలో, వెనుకబడిన కుటుంబంలో పుట్టిన తన లాంటి వ్యక్తికి జాతికి సేవ చేసే అవకాశం లభించిందని ఆయన సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. మన దేశ రాజ్యాంగం కోట్లాది మంది ప్రజలకు నమ్మకం, బలం, గౌరవం యిస్తుందని నరేంద్రమోది అన్నారు.

ఎన్.ఎస్.డి.

కాంజే నీట్

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని ఖర్గే సామాజిక మాధ్యమంలో ఈరోజు కోరారు. నీట్ తో పాటు అనేక పోటీ పరీక్షల్లో పేపర్ లీక్, రిగ్గింగ్, అవినీతి అంతర్భాగం అయిపోయాయని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ అవకతవకలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు.

ఎన్.ఎస్.డి.

UP YOGI MEETING JOBS

ఉత్తరప్రదేశ్ లో పెండింగ్ లో ఉన్న నియామకాలను సత్వరమే పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలని, తరచుగా సంభవించే విద్యుత్ కోతలను అరికట్టాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాధ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో

నిరుద్యోగం, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయటంలో అలసత్వం, పేపర్ లీక్ లు, తరచుగా సంభవించే విద్యుత్  కోతలు మొదలైన అంశాలపై ప్రతిపక్షం విమర్శించింది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ నిన్న ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి, వివిధ శాఖలలో ఉన్న ఖాళీ పోస్టులకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత సెలక్షన్ కమిషన్ లకు పంపాలని అధికారులను కోరినట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

ఎన్.ఎస్.డి.

**International Day of Yoga 2024**

2024 అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించేందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, ఆయుష్ మంత్రిత్వ శాఖలు సన్నాహకాలు ప్రారంభించాయి. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన జరిగే యోగ దినోత్సవ కార్యకలాపాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ కొటేచా సమీక్షించారు. యోగ పట్ల అవగాహన కల్పించడానికి వైవిధ్యభరితమైన కార్యక్రమాలను నిర్వహించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. యోగా వల్ల కలిగే లాభాల పట్ల అవగాహన కల్పిస్తారు. పి.ఐ.బి., ప్రసార భారతి, తదితర విభాగాలతో పాటు, వివిధ మీడియా శాఖలు ముఖ్యమైన కార్యకలాపాల రూపకల్పన చేస్తున్నాయి. దూరదర్శన్, ఆకాశవాణి ద్వారా వివిధ కార్యక్రమాలు ప్రసారమవుతాయి. దూరదర్శన్ ద్వారా యోగా నిపుణుల చేత ఉదయం ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమంతో పాటు, ఇతర కార్యక్రమాలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

పి.ఐ.బి

CONGRESS-STATUE

పార్లమెంట్ భవనంలో వున్న మహాత్మాగాంధి, ఛత్రపతి శివాజీ మహరాజ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలను వాటి స్థానం నుంచి మరొక చోటుకు తరలించబోవడాన్ని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. కొత్త ఢిల్లీలో ఈరోజు కాంగ్రెస్ నాయకులు పవన్ ఖేరా మీడియాతో మాట్లాడుతూ... ఈ నేతల విగ్రహాలను మరో చోటుకు మార్చడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పార్లమెంట్ కు, పార్లమెంట్ వెలుపల ప్రజలకు ప్రభుత్వం ఇందుకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే పార్లమెంట్ భవన ప్రాంగణం నుంచి ఈ మహానేతల విగ్రహాలను మరో చోటుకు తరలిస్తున్నట్టు వచ్చిన వార్తలను లోక్ సభ సచివాలయం ఖండించింది.

NSD

SOUTH AFRICA – GOVT

దక్షిణాఫ్రికాలో అధికారంలో ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ – ఏ.ఎన్.సి మే 29న జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో ఖచ్చితమైన మెజారిటీ సాధించలేకపోయింది. ఎన్నికలలో గెలిచిన వివిధ రాజకీయ పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమ పార్టీ అంగీకరించిందని, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, ఏ.ఎన్.సి పార్టీ నేత సిరిల్ రామపోకు విలేకరుల సమావేశంలో తెలిపారు. 30 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న ఏ.ఎన్.సి పార్టీ మొదటిసారిగా ఖచ్చితమైన మెజారిటీ సాధించలేక పోయింది. ఈ ఎన్నికలలో 400 సీట్లకు గాను కేవలం 159 సీట్లు మాత్రమే ఈ పార్టీ సాధించింది.

ఎన్.ఎస్.డి.

REV – MUMBAI-FESTIVAL

ముంబయిలో ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు 18వ ముంబయి అంతర్జాతీయ చలన చిత్రోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఈ మధ్యాహ్నం సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మీడియాతో మాట్లాడుతూ... ఈ చిత్రోత్సవంలో భాగంగా ఢిల్లీ, చెన్నై, పూనె, కోల్ కత్తాలలో 59 దేశాలకు చెందిన 314 సినిమాలు ప్రదర్శిస్తారని చెప్పారు. జపాన్, రష్యా, ఇరాన్, ఇటలీ, వియత్నాం, మాలీ దేశాలకు చెందిన 17 సినిమాలను ప్రదర్శిస్తారు. ఎనిమిది ప్రపంచ ప్రదర్శనలు, ఆరు అంతర్జాతీయ ప్రదర్శనలు, 17 ఆసియా ప్రదర్శనలు, 15 భారత ప్రదర్శనలు వుంటాయి. ముంబయి అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఎమ్.ఐ.ఎఫ్.ఎఫ్ కు మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం 20 బ్రాండ్లకు పైగా కార్పొరేట్ సౌజన్యం అందుతోంది.

NSD

FRENCH OPEN SEMI FINAL

ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో ఈరోజు సాయంత్రం ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్స్ మ్యాచ్ లు జరగనున్నాయి. మొదటి సెమీ ఫైనల్ లో స్పెయిన్ ఆటగాడు కార్లోస్ అల్కరాజ్ గర్ఫియా, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ తో తలపడనుండగా, రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ లో నార్వేకి చెందిన కాస్పర్ రూడ్, జెర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్ తో ఆడతారు. మహిళల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ లో రేపు పోలెండ్ కు చెందిన ఇగా స్వియాటెక్, ఇటలీకి చెందిన జాస్మిన్ పాలినితో తలపడతారు.

ఎన్.ఎస్.డి.

IMD-HEAT WAVE

దేశ తూర్పు ప్రాంతం, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ లలో వచ్చే నాల్గు రోజులలో వడగాలుల తీవ్రత కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ సూచించింది. జార్ఖండ్, బీహార్, ఒడిషా, పంజాబ్, హర్యానాలలో వడగాలుల తీవ్రత వుంటుంది. తూర్పు భారతంలో వచ్చే రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరగవచ్చు. మరోవైపు మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తర అంతర్ ప్రాంతంలో వచ్చే ఐదు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ బెంగాల్, ఉప హిమాలయ ప్రాంతం, సిక్కీం, అస్సాం, మేఘాలయ, అరుణాచల్, నాగాలాండ్ లలోని అక్కడక్కడ వర్షం కురియవచ్చు.

NSD

UP-YOGI MEETING JOBS AND POWER CUTS

In Uttar Pradesh, Chief Minister Yogi Adityanath has directed officials to fill government vacancies and complete pending appointments at the earliest and stop frequent power cuts. In the recently held general elections the issues of unemployment, lack of alacrity in filling government vacancies, paper leak and frequent power cuts was raised by opposition.

Aakashwani correspondent reports that in a high level meeting held yesterday Chief Minister asked officials to send the proposals regarding the vacant post in the departments to the respective selection commissions. The state government has also provided the facility of E-Proposals to ensure the ease of appointment process. Mr. Yogi further emphasised on examining the rules carefully before sending proposals, making sure no questionable proposals are sent and to decide on a timeline for the selection process.

The issue of frequent power cuts also discussed in the meeting and chief minister said that in the wake of extremely hot weather, state electricity department officials should repair transformers and fix problems like power tripping at the earliest. He directed them to to go for power cuts only when it is absolutely necessary.

Apart from this, Yogi also directed all outstanding payments of the previous season should be made to sugarcane farmers before the start of the new sugarcane crushing season. He directed officials that there needs to be a fixed time frame for addressing public grievances and no carelessness will be tolerated at any level.

**Secretary (I&B) and Secretary (AYUSH) review preparations for outreach activities of International Day of Yoga 2024**

Ministry of Information & Broadcasting (I&B) and the Ministry of AYUSH have initiated the preparations for organisation of International Day of Yoga (IDY) 2024. Shri Sanjay Jaju, Secretary, Ministry of Information & Broadcasting (I&B) and Vaidya Rajesh Kotecha, Secretary, Ministry of AYUSH reviewed media and outreach activities for the upcoming IDY 2024 celebrated annually on 21st June, here today.

The Media Units of the Ministry of Information & Broadcasting are preparing to organise a variety of program activities to create awareness about the Common Yoga Protocol (CYP) along with awareness about the benefits of practising Yoga. Key activities are planned by various media units including Press Information Bureau, PrasarBharati, New Media Wing, and others.

Public Service Broadcaster, PrasarBharati would be broadcasting and telecasting different programs through Doordarshan (DD)/All India Radio (AIR) Network. Doordarshan would be broadcasting programmes/interviews with Yoga experts along with telecasting special LIVE morning shows.

Akashvani will broadcast programmes to promote Yoga as a way of life and for the overall wellness of people, in collaboration with 'Morarji Desai National Institute of Yoga', an autonomous organisation under the Ministry of AYUSH. The Ministry of AYUSH has prepared a 'Yoga Geet' which would be shared across all media platforms.

The Ministry of I&B would continue with the initiative of encouraging private media organisations with Antarashtriya Yoga Diwas Media Samman (AYDMS). Ministry of Information & Broadcasting had instituted the Antarashtriya Yoga Diwas Media Samman (AYDMS) on 09.06.2023 for recognizing the contribution of Media Houses/Companies in Print, TV and Radio in spreading the message of Yoga. The award categories include 'Best Media Coverage in Yoga in Newspaper', 'Best Media Coverage in Yoga in Electronic Media (TV)' and 'Best Media Coverage in Yoga in Electronic Media (Radio)'. The Awards for this year, along with the awards of last year's, would be presented at a later date after the completion of this year's celebrations.

The New Media Wing (NMW) would be conducting activities like 'Yoga with Family' contest through Ministry of I&B's social media accounts as a challenge for families to do Yoga together and upload reels using the Yoga Geet. A 'Yoga Quiz - Guess the Aasan' will also be organised. The IDY 2024 Podcast will be released.

Apart from this, various Media Units and Organizations of Ministry of I&B will organise sessions/workshops on yoga as a run-up to IDY. Yoga camps, seminars, etc., will also be conducted this year to promote yoga and wellness among the employees.

The scale and the level of celebration of the IDY has been increasing every year since the recognition of June 21 as the "International Yoga Day". Prime Minister Shri Narendra Modi has been at the fore-front of the efforts of the Government to take Yoga to the world. On the occasion of the 9th International Day of Yoga 2023, Prime Minister had led the festivities at the UN headquarters in 2023 attended by delegates from 135 nations. A Guinness World Record was set with 135 nations participating in the Yoga celebration. The event was also celebrated on a larger scale with new initiatives. The main national event organised in Jabalpur, Madhya Pradesh saw over 15,000 enthusiastic participants demonstrating the Common Yoga Protocol (CYP) in the presence of Vice President, Shri JagdeepDhankar.

In addition, the 'Ocean Ring of Yoga' saw naval personnel from 19 ships across 34 countries participating in yoga demonstrations with support of the Ministries of Defence, External Affairs, and Ports Shipping, and Waterways. Yoga demonstrations were held from the Arctic to Antarctica, including India's research bases, Himadri and Bharati. The Indian armed forces created the 'Yoga Bharatmala' and coastal demonstrations were termed 'Yoga Sagarmala.'

At the grassroots levels, the 'HarAangan Yoga' initiative connected with rural communities, organising yoga sessions at Panchayats, Anganwadi centres, and schools, covering around 200,000 locations. The estimated participation in the IDY 2023 was 23.4 crore.

*******

IMD - HEAT WAVE

The India Meteorological Department (IMD) has predicted heat wave conditions over parts of east India, Uttar Pradesh and Madhya Pradesh during next four days. It has forecast heat wave conditions over Jharkhand, Bihar, Odisha, Punjab and Haryana. IMD said, the maximum temperature will rise by about 2 to 3 degree Celsius over East India during next two days.

On the other hand, the weather office has also forecast heavy to very heavy rainfall over Maharashtra and North Interior Karnataka during next five days. Isolated heavy rainfall is also likely over Sub-Himalayan West Bengal, Sikkim, Assam, Meghalaya, Arunachal Pradesh and Nagaland.

CONGRESS-STATUE

Congress has slammed the government's move to relocate the statues of Mahatma Gandhi, Chhatrapati Shivaji Maharaj, and Dr. Bhimrao Ramji Ambedkar from their original positions in the Parliament House complex.

Briefing media in New Delhi today, Congress leader Pawan Khera said, the countrymen want to know what is the real intention behind shifting of statues of great leaders. He said, the government has to answer about this in the Parliament and outside the Parliament.

However, Lok Sabha Secretariat has denied the allegations of shifting of statue of great leaders saying that these statues have not been removed from the Parliament House complex. It said, their statues are being installed systematically and respectfully inside the Parliament House complex.

PM-CONSTITUTION

Prime Minister Narendra Modi today said that every moment of his life is dedicated to upholding the noble values enshrined in the Constitution of India, given by Dr. Babasaheb Ambedkar. In a social media post, Mr. Modi said, it is only due to the Constitution that a person like me, born into poverty and in a backward family, is able to serve the nation. He said, country's constitution gives crores of people hope, strength and dignity.

KHARGE-NEET

Congress President Mallikarjun Kharge has demanded a high level probe to investigate the alleged irregularities in NEET exam. In a social media post today, Mr. Kharge said, a high-level investigation should be conducted under the supervision of the Supreme Court. He alleged that paper leaks, rigging and corruption have become an integral part of many examinations including NEET. He blamed government for the irregularities in the exams.

REV MUMBAI-FESTIVAL

18$^{th}$ Mumbai International Film Festival will be held in Mumbai from 15$^{th}$ to 21$^{st}$ of this month. Briefing media in New Delhi this afternoon, Secretary, Ministry of Information and Broadcasting Sanjay Jaju said MIFF screenings will also be held in Delhi, Chennai, Pune and Kolkata.

(S/B Sanjay Jaju)

During the festival, 314 films will be screened from 59 countries. Special theme of the festival is India in Amrit Kaal. A total of 17 films from Japan, Russian, Belarus, Iran, Italy, Vietnam and Mali will be showcased during the festival. There will be 8 world premieres, 6 international premieres, 17 Asia premieres and 15 India Premieres. Special packages have been curated in this edition, including Award winning films package of

Oscars and Berlinale. Opening Film of the film festival will be "Billy and Molly, an Otter Love Story".

This year for the very first time, MIFF has received corporate collaborations from more than 20 brands in the festival.

**OATH CEREMONY:** Senior BJP leader Narendra Modi will take oath as the Prime Minister for the third time on Sunday. The oath taking ceremony will be held at 6 PM in Rashtrapati Bhawan. Union Minister Pralhad Joshi informed this during the NDA Parliamentary Party meeting in New Delhi today. President Droupadi Murmu will administer the oath to Narendra Modi and his new cabinet. The NDA leaders today met President and staked a claim to form new government. Earlier in the day, NDA Parliamentary Party unanimously elected Narendra Modi as its leader at the Central hall of the old Parliament building. Senior BJP Leader and Union Minister Rajnath Singh moved a proposal to elect Modi as NDA leader and it was supported by leaders of all NDA allies. Modi has also been elected as the leader of BJP in Lok Sabha and BJP parliamentary party. Proposing the name of Modi, Rajnath Singh said that he is the most suitable person for this posts. Supporting the proposal, Union Minister's Amit Shah and Nitin Gadkari seconded the proposal. TDP Chief Chandrababu Naidu said NDA government under the visionary leadership of Narendra Modi has taken significant initiatives in the last ten years and added the country witnessed remarkable progress and transformation. Extending his support to Prime Minister Modi, Bihar Chief Minister and JD (U) President Nitish Kumar said that they will work together under Modi's leadership. Speaking on the occasion, Modi said, NDA is not a group of parties that have come together for power but it is an alliance committed to work with the spirit of nation first. He said alliance aim will be to reach unanimity in all decisions and added the new government will focus on good governance, development and minimum interference in lives of common citizens. He attacked opposition parties over its poll promises and accused it of misleading people during poll campaign. Modi also took a dig at Congress saying party could not touch the figure of 100 seats in this Lok Sabha polls.

NSD